మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయుసి) ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కార్మికులంతా నిర్వహించుకున్నారు. ముందుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కార్మికులంతా స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, జె కామేష్ మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. బ్రిటిష్ వారి పరిపాలనలో ఎంతోమంది భారతీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టడం జరిగిందన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ ఎంతో క్రమశిక్షణగా నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల శీను మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

జాతీయ పతాకావిష్కరణ చేసిన కలెక్టర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురువారం ఉదయం కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ గీతాలాపన అనంతరం, పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్.డి. అనిత, ఎస్డీసీలు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

వి కృష్ణంరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సిపిఐ నాయకులు ఏఐటీయూసీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దివంగత వి కృష్ణంరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు గురువారం కృష్ణంరాజు 3వ వర్ధంతి సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ రంగరాజు, బుగత అశోక్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న అందుల పాఠశాలలో బాల బాలికలకు టిఫిన్ ఏర్పాటు చేశారు. అనంతరం మహారాజా ఆసుపత్రి, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమర్ భవన్ లో జిల్లా కార్యదర్శి రమణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వి కృష్ణంరాజును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన మూడో వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయన ఎన్నడూ కార్మికుల సమస్యలపై కృషీ చేసేవారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగభూషణం, అప్పురబోతు జగన్నాథం, విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
శకటాల ద్వారా ప్రభుత్వ ప్రగతి ప్రదర్శన
ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో ఎస్పీ వకుల్ జిందాల్, మంత్రి కొండపల్లి, కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర- విజయనగరం: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శాంతికపోతాలను ఎగురవేశారు. వివిధ పోలీసు దళాల పెరేడ్ తిలకించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకు హాజరైన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్‌సిలు పాకలపాటి రఘువర్మ, డాక్టర్ సురేష్‌బాబు, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు తదితర ప్రముఖులను పరిచయం చేసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీసు అధికారులకు సేవా పతకాలను అందించారు. ఈ సందర్భంగా 15 మంది కార్గిల్ యుద్ధవీరులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా, వికసిత్ ఎపి విజన్ డాక్యుమెంట్‌ను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను, తద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను, భవిష్యత్తులో అమలు చేయనున్న పథకాలను తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పథకం వల్ల పేదలకు కలుగుతున్న లబ్దిని, ఉచిత ఇసుక విధానాన్ని వివరించారు. ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే భోగాపురం అంతర్జా తీయ విమానాశ్రయాన్ని 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలితీరుస్తామన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర సమరయోధులత్యాగాలను, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతీఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమా నికి హాజరైన మంత్రి శ్రీనివాస్‌కు కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్‌పి వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ స్వాగతం పలికారు. హర్ ఘర్ తిరంగా సంతకాల ఉద్యమంలో భాగంగా, మంత్రి శ్రీనివాస్, కలెక్టర్ అంబేద్కర్‌లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డుపై జైహింద్ అని రాసి సంతకాలు చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి. ముందుగా ప్రదర్శించిన పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జయహో నా జన్మభూమి-జామి కెజిబివి విద్యార్థులు, దేశ్ రంగేలా రంగేలా-నెల్లిమర్ల ఎంజెపిఏపిబిసివెల్ఫేర్ స్కూల్, సరిహద్దున నువ్వే లేకుంటే-విజయనగరం ఫోర్ట్ సిటీ స్కూల్, వందేమాతరం రీమిక్స్- చీపురుపల్లి, రాజాం బాలభవన్, దేశమంటే జనమంతా-విజయనగరం పిఎస్ఆర్ స్కూల్, భారత్ పిలిచిందోయ్-చీపురుపల్లి డాక్టర్ అంబేద్కర్ బాలియోగి గురుకులం తదితర విద్యా సంస్థల విద్యార్థులు దేశభక్తి గీతాలతో నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు.

ఆకట్టుకున్న శకటాలు

ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది. వ్యవసాయం-ఉద్యాన-పట్టు శాఖలు, డిఆర్‌డిఏ-వెలుగు, విద్యా శాఖ, వైద్యారోగ్యశాఖ, అగ్నిమాపక-విపత్తుల నిర్వహణ-పోలీస్, క్రీడా ప్రాధికార సంస్థ, మున్సిపాలిటీ, పరిశ్రమలశాఖ, డ్వామా, మహిళాభివృద్ధి-శిశు సంక్షేమం మొదలగు ప్రభుత్వ శాఖలు తమ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ శకటాలను ప్రదర్శించి ఆకట్టుకున్నాయి.

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

ప్రగతిని ప్రదర్శించిన స్టాల్స్

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని, కార్యకలాపాలను ప్రదర్శిస్తూ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. డిఆర్డిఏ-వెలుగు, పౌర సరఫరాలు, నైపుణ్యాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ, వైద్యారోగ్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, చేనేత జౌళిశాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ, స్త్రీశిశు సంక్షేమశాఖ, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, మత్స్యశాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈ స్టాల్స్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్‌పి వకుల్ జిందాల్, జెసి సేతు మాధవన్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ అదితి గజపతిరాజు సందర్శించారు. డిఆర్‌డిఏ-వెలుగు ద్వారా పిఎంఈజిపి, బ్యాంకు లింకేజి, స్త్రీనిధి తదితర పథకాల నుంచి 38,534 మందికి రూ.277.97 కోట్ల విలువైన రొటావేటర్, ఆటో, ట్రెషర్ తదితర ఉపకరణాలను, పిఎంఎఫ్ఎంఈ, యుపివిసి యూనిట్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ద్వారా ఆరుగురు దివ్యాంగులకు రూ.2.55 లక్షలు విలువైన ల్యాప్‌టాప్, టచ్ ఫోన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలు కిలారి అశ్విని, తమకు డిగ్రీవరకు ప్రభుత్వ అంథుల పాఠశాలలోనే చదువుకొనే అవకాశాన్ని కల్పించాలని మంత్రి శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేయగా, అందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన క్రింద ఎపిఇపిడిసిఎల్ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద మంత్రి శ్రీనివాస్, కలెక్టర్ ఇతర ప్రముఖుల సెల్ఫీలు దిగారు. మెప్మా ద్వారా 586 సంఘాలలో ఉన్న 5860 మంది సభ్యులకు రూ.53,04,85,000 బ్యాంకు లింకేజీ పంపిణీ చేశారు. చేనేత జౌళిశాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌లో వస్త్రాలను ఎంపి కలిశెట్టి కొనుగోలు చేశారు.

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు ఆధ్వర్యంలో

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సాగు వెంకట మురళి కృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ వెంకట మురళి కృష్ణారావు మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెంకట మురళి కృష్ణారావు మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం ఎంతో మంది మహనీయులు ప్రాణత్యాగం చేసి అనేకమంది జైలు జీవితం గడిపారని మహనీయులు త్యాగాలను కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం జీవితాలను త్యాగాలు చేసిన మహనీయులు త్యాగాలను కొనియాడారు. అనంతరం విధులో ఉత్తమ సేవలు అందించిన పలువురు సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గొలగాని రమాదేవి, చెలికాని మురళి కృష్ణ రావు, కౌన్సిల్ సభ్యులు పాలవలస ఉమామహేశ్వరరావు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్, మున్సిపల్ ఆర్ఐ సురేష్ బాబు ,త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: భారత 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ జాతీయ జండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణీరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.మోహన మురళీ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం.సింహాచలం, ప్రధాన కార్యదర్శి కె.సింహాచలం, న్యాయవాదులు, సూపరిండెంట్ అల్లు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగర అభివృద్ధికి అందరి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కస్పా హై స్కూల్ విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనులు ఆత్మార్పణ ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా తీసుకోవాలని భావిస్తున్నానన్నారు. మన నగరపాలక సంస్థ నుండి ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని భావిస్తున్నానన్నారు. ఇప్పటివరకు నగరంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. 5 కోట్ల రూపాయలతో చెరువులను సుందరీకరించామన్నారు.. రెండున్నర కోట్ల తో జంక్షన్ లను అభివృద్ధి చేయగలిగాము. 15వ ఆర్థిక సంఘం నిధులు 4.20 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు రోజు విడిచి రోజు నీటిని అందిస్తున్నాం. మరో రెండు నెలల్లో 70 లక్షతు వెచ్చించి రహదారుల పాక్షిక మరమ్మత్తులు చేపట్టనున్నాం. రూ.63 కోట్లతో నీటి పంపిణీ విధానాన్ని మరింత మెరుగుగా చేపట్టనున్నాము. అలాగే ఇంటింటి చెత్త సేకరణ సజావుగా జరుగుతోంది. ప్రతి సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ వేడుకలలో డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, కమిషనర్ ఎంఎం నాయుడు, సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరవద్దు

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఆగస్టు 15న ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ జెండాను ఎగుర వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యంను సాధించేందుకు చాలామంది స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పోరాటాలు, త్యాగాలు, కృషి ఫలితంగా లభించిందన్న విషయాన్ని మరువద్దన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేష ధారణతో ఆహ్వానితులను ఆనందపర్చారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికేట్లను ప్రదానం చేసారు. అనంతరం, విద్యార్థులకు జిల్లా ఎస్పీ మిఠాయిలను, చాక్లెట్స్, బిస్కెట్లును పంచి పెట్టారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను, విద్యార్థులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ఎస్పీ సిఐలు కేకేవి విజయనాథ్, ఈ.నర్సింహమూర్తి, ఆర్ఎస్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.భగవాన్, ప్రిన్సిపాల్ సంధ్య, ఆర్ఎస్ఐ వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్మ్డ్ రిజర్వులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయనగరం జిల్లా ఆర్మ్ డ్ రిజర్వులో ఆగస్టు 15న జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిం చారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాఎస్పీ వకుల్ జిందల్ ముఖ్యఅతిధిగా హాజర య్యారు. జిల్లా ఎస్పీ సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగుర వేసారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు, చాక్లెట్లు పంచి పెట్టారు.

జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ..

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆగస్టు 15న జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగుర వేసారు. అనంతరం, అదనపు ఎస్పీ పోలీసు కార్యాలయ ఉద్యోగులు, పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం. సోల్మన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, డిటిసి డిఎస్పీ ఎం.వీర కుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు కే.కే.వి.విజయనాథ్, ఈ.నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ ఎన్. శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.భగవాన్, పోలీసు కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకర రావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర- శృంగవరపుకోట: శృంగవరపు కోట పట్టణంలో స్థానిక మండల రెవెన్యూ అధికార వారి కార్యాలయంలో ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో అరుణ్ కుమారి, డిప్యూటీ ఎమ్మార్వో కింతలి భరత్ కుమార్, ఎమ్మార్వో సిబ్బంది తో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ యందు సర్కిల్ ఇన్స్పెక్టర్ వేచలపు నారాయణ మూర్తి మువ్వన్నెల జెండా అనే ఆవిష్కరించి పోలీస్ సిబ్బందికి మరియు సచివాలయ పోలీస్ సిబ్బందికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ గంగ రాజు తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎస్.కోట సర్పంచ్ గనివాడ సంతోషికుమారి భారతదేశ జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వివి అనురాధ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో స్వతంత్రపు జెండా ఆవిష్కరించి మండల పరిషత్ అభివృద్ధికి అధికారి సాంబశివరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నర్సింగరావు లక్ష్మి వివిధ విభాగాల అధికారులు మండల అభివృద్ధి అధికారి వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎస్.కోట శాఖా గ్రంధాల యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోషి కుమారి, లైబ్రరీ అధికారి దామోదర శ్రీధర్ పోటీ పరీక్షలకై లైబ్రరీని వినియోగించుకుంటున్న విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక బిసి సంక్షేమ వసతి గృహం యందు వార్డెన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జండా ఎగరేసి విద్యార్థులు విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది.

దేశానికి సేవలు చేస్తున్న వారిని సత్కరించుకోవాలి

ఈవోపిఆర్‌డి శ్రీదేవి

విశాలాంధ్ర-జామి: తమ ప్రణాలను పణంగా పెట్టి దేశ రక్షణకు, అలాగే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సైనికులకు మనమంతా రుణపడి వుంటామని, అటువంటి వారిని సత్కరించుకోవడం మన దేశ భక్తిని తెలియజేస్తుందని మండల పంచాయతీ విస్తరణాధికారి శ్రీదేవి తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని జామి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉపసర్పంచ్ అల్లు పద్మతోపాటు పంచాయితీ పాలకులు, సిబ్బంది కలిసి మాజీ సైనికుడు చలుమూరి జగన్‌ను ఘనంగా తస్కరించారు. దుశ్శాలువ కప్పి, పూలమాల వేసి సైనికులపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే గ్రామాన్ని పారిశుద్యంనుంచి నిరంతరం కాపడుతున్న గ్రీన్ అంబాసిడర్లను శాలువలతో సత్కరించి పారిశుధ్య సిబ్బంది పట్ల తమ బాధ్యతలను గుర్తించారు. నేడు గ్రామాభివృద్ధికి ఎన్ని నిధులు వెచ్చించినా గ్రీన్ అంబాసిడర్లు లేకపోతే ఉపయోగంలేదని అన్నారు. పారిశుధ్య సిబ్బంది చేస్తున్న కృషికి వెలకట్టలేమని అన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు తమవంతు బాధ్యతగా పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలను పలువురు అ భి, న ం ది ం చా ర ు . కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శంకరరావు, భారతి, సచివాలయ సిబ్బంది, పలువురు స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి చేరువ కావాలి

ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఎంతోమంది మహానుభావులు స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు సైతం త్యాగం చేసి, సాధిం చిన స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని చీపురుపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం చీపురుపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన జాతీయ పతాక ఆవిష్కరించారు. అనంతరం చీపురుపల్లి బాలురు ఉన్నత పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో చీపురుపల్లి బాలురు ఉన్నత పాఠశాల ఎన్సిసి స్టూడెంట్స్ ప్రదర్శించిన పలు వి న్యా సా ల ను ఆయన తిలకించారు. ఎన్సిసి స్టూడెంట్స్ ప్రదర్శించిన పిరమిడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక చీపురుపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణమనందు జూని యర్ సివిల్ జడ్జ్ ప్రేమలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ. చీపురుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి. మండలంలో గల అన్ని పాఠశాలల యందు పాఠశాలల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ లు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ సర్పంచులు. చీపురుపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద ఎస్సై కె కిరణ్ కుమార్ నాయుడు. లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు.. మండలంలో గల అన్ని కార్యాలయం నందు, అన్ని గ్రామా లలో వివిధ సంస్థల ప్రతి నిధులు ఆయా సంస్థల కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తహసిల్దార్ ఎన్ తాతారావు ఎంపీడీవో డి శ్వేత ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు , సబ్ రిజిస్టర్, ఎస్ టి ఓ , అగ్రికల్చరల్ డిపార్ట్మెంట్ ఏడి ఆర్ ఈసీఎస్ సిబ్బంది, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి ప్రి॥ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు
I.A. 654/2021, Os 30/2018
Between:
Kota Yellam Naidu... Petitioners
And
District Collectors
Vizianagaram ... Respondent
To
R4. Kota Jaya Prakash S/o Late Satyanarayana, Rangampeta, Seethanagaram (m) Vizianagaram Dist.
R5. Kota Srinivasa Rao S/o Late Satya Narayana, Bangarupalem, Seethanagaram (m)
R6. Barda Janakamma S/o Bhaskara Rao, Naidu Colony, Bobbili Village, Mandalam Vizianagaram Dist.
పై నెంబరు దావా యందలి ప్రతివాది నెం 3పై డిక్లరేషను దావా దాఖలు చేసి యున్నాను. సదరు దావాలో యందలి రెస్పాండెంట్/ప్రతివాది నెం.3 కాలం చేసియున్నారు. కాలం చేసిన ప్రతివాది నెం.3 యొక్క వారసులు చేర్పించమని సెక్షన్ 5 పిటీషను దాఖలు చేసియున్నాను. సదరు పిటీషను వాయిదా తేది. 3-9-2024 కి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా దినం పై కోర్టులో ఉదయం 10-30 గంటలకు హాజరు కావలెను. లేనియెడల మీ వరోక్షమందు తీర్మానించ బడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
- బై ఆర్డర్-
బొబ్బిలి
తేది. 11-8-2024
శ్రీ కండాపు ప్రసాదురావు
పిటీషనరు తరుపువకీలు, బొబ్బిలి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనతో నవ యుగం ప్రారంభం

ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలో గల పలు ప్రభుత్వ మరియు ప్రైవేట్ శాఖల యందు కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబినాయన జాతీయ పతాకావిష్కరణ 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలసి,చిన్నారి విద్యార్థులతో జాతీయ గీతం ఆలపిస్తూ, ఎమ్మెల్యే బేబీ నాయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.తహసీల్దార్ కార్యాలయము లో తహశీల్దార్ ఎం శ్రీను అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారి హోదా కల్పించిన నియోజకవర్గ ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో నవయుగం ప్రారంభమైందని గత ఐదు సంవత్సరాలు అభివృద్ధిలో వెనకబడిన రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అధికారుల వద్దకు ప్రజలు వస్తే సహృదయంతో వారికి సమస్యలు పరిష్కారం చేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో, ఉప తాసిల్దార్ చిన్నారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, గ్రామ రెవెన్యూ అధికారులు గాడి సత్యనారాయణ, గొట్టాపు సింహాచలం, శేఖర్, ఈశ్వరరావు, రెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో సూపరింటెండెంట్ డాక్టర్ గేదెల.శశిభూషణరావు అధ్యక్షతన హాస్పిటల్స్ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే బేబీ నాయన జెండా ఆవిష్కరణ చేశారు.

సిపిఐ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యదర్శి ఒమ్మి రమణ చే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంచి పట్టారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి భారతీయుడు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారంటే అందుకు ఎంతోమంది పోరాట యోధుల త్యాగఫలమని గుర్తించుకోవాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి బుగత అశోక్, నాయకులు ఎస్‌రంగరాజు, నాగభూషణం, అప్పురబోతు జగన్నాథం, విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం, నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ డాక్టర్ అవార్డు పొందిన తాళ్లపూడి సువర్ణ

విశాలాంధ్ర-విజయనగరం: వృత్తిలో అంకితభావంతో పనిచేసి, అందరి మన్నలను పొందిన తాళ్లపూడి సువర్ణ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వై వి రమణ చేతులమీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డును సువర్ణ అందుకున్నారు. వృత్తిలో నిబద్ధత అంకిత భావంతో పనిచేసిన అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం ప్రతి ఏడాది ఉత్తమ అవార్డులను ప్రధాన%శీ% చేస్తుంది. అయితే గజపతినగరం నియోజకవర్గంలో జివికె సంస్థలో వెటనరీ డాక్టర్ గ పనిచేస్తున్న సువర్ణ అతితక్కువ కాలంలోనే ఉత్తమ అవార్డు అందుకోవడంతో తోటి ఉద్యోగులు శుభాకాంక్షలుతో పాటు పలువురు మన్ననలను పొందారు.

సీతం కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 78వ సంవత్సర స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కె. సంతోష్ కుమార్, బి. సూర్య లక్ష్మి హాజరయ్యారు. ఈ సంద్భంగా దేశభక్తిగేయాలు, నృత్య ప్రదర్శనలు, ఎన్.సి.సి. క్యాడెట్లు పరేడ్ నిర్వ హించారు. అలాగే పిరమిడ్లతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ &కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి చేతుల మీదుగా మువ్వన్నెల పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయతని బాధ్యతగా ఇచ్చింది నాటి తరం.. భారతీయతని బలంగా మార్చుకుంది నేటి తరం..మరింత మురవాలి ముందుతరం.. అంటూ నేటి యువతకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మజ్జి. శశి భూషణ్ రావు మాట్లాడుతూ మనుషులు పుడతారు.. చనిపోతారు. కానీ కొందరు మాత్రమే చరిత్రలో నిలిచిపోతారు. తమ జీవితాన్నే పణంగా పెట్టి మానవ జాతి ఉన్నంత వరకు చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు.ఈ నేపథ్యంలో ముఖ్య అతిథులైన కె. సంతోష్ కుమార్ మాట్లాడుతూ కోటాను కోట్ల జనంలో బహుకొద్ది మంది మాత్రమే గొప్పవారు ఉంటారన్నారు. ప్రపంచంలో ప్రతి జాతిలోనూ ఈ తరహా మహాను భావులు పుట్టి తమ సేవలతో పునీతులయ్యారన్నారు. అలాంటి వారిలో మన తెలుగు వారు కూడా ఉండటం మనకు గర్వ కారణం అన్నారు. బి.సూర్యలక్ష్మి మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం, అమరవీరుల త్యాగఫలం, బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం, మన స్వాతంత్ర్యం అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.వి.రామమూర్తి, కెప్టెన్ ఎం. సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, సి.ఎస్.ఓ కె. సత్య నారాయణ, పి.డి జె.మహేశ్వరరావు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది, ఎన్ఎస్సి కాడెట్స్, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

తాటిపూడి జలాశయానికి గొర్రిపాటి పేరు తొలగించడం అమానుసం

మాజీ డిసిసిబి చైర్మన్ చిన రామునాయుడు

విశాలాంధ్ర-వేపాడ : స్వాతంత్ర్య సమరయోధుడు సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసి జలాశయాన్ని సాధించిన గొర్రిపాటి బుచ్చి అప్పారావు జలాశయం పేరును తాటిపూడి జలాశయంగా పేరు మార్చడం అమానుషమని మాజీ డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రమైన వేపాడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిపూడి జలాశయానికి గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుడు గొర్రెపాటి బుచ్చప్పారావు పేరు నామకరణం చేస్తే ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆపేరు తొలగిస్తూ జీఓ.నెంబర్ 38 జారీ చేయడం విచారకరం అన్నారు.ఇది వెలమ సామాజిక వర్గానికి మహోన్నత వ్యక్తికి అవమానం కలిగించినట్టేనని ఆయన మండిపడ్డారు.నాడు వేలాది మంది రైతుల సాగునీటి అవసరాలు తీర్చడం కోసం గోర్రిపాటి బుచ్చి అప్పారావు పోరాటం చేసి తాటిపూడి జలాశయాన్ని సాధించారని, జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు సొంత భూమి.10 ఎకరాలు రాసి ఇచ్చిన రైతు బాంధవుడు గొర్రెపోటి బుచ్చ అప్పారావు అని అలాగే 2014 -19 మధ్య తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆనాటి మంత్రులు తాటిపూడి జలాశయానికి గొర్రెపాటి బుచ్చప్పారావు పేరును పెట్టాలని విన్నవించి నప్పటికీ పట్టించుకున్న దాఖలు లేవన్నారు.2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి తాడిపూడి జలాశయానికి, గొర్రిపాటి బుచ్చి ప్పారావు జలాశయంగా పేరు పెడుతూ ఉత్తర్వులు జారీ చేసి నామకరణం చేయగా ఉత్తరాంధ్ర ఉమ్మడి జిల్లాలైన శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాలకు చెందిన ప్రజలు ఆనందించారన్నారు.అలాగే భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే సమయంలో స్వాతంత్ర్య సమరయోధుడైన గొర్రిపాటి బుచ్చ అప్పారావు జలాశయం పేరును తాడిపూడి జలాశయం మార్చడం సరైన పద్ధతి కాదన్నారు.ఇప్పటికైనా అధికార కూటమి ప్రభుత్వం పునరాలోచించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా రాజకీయాలకు అతీతంగా ఆ పేరును కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, నీలకంఠరాజుపురం ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, వీటీపీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గాను చీపురుపల్లి కానిస్టేబుల్ కు డిస్క్ సిల్వర్ అవార్డు ప్రధానం



విశాలాంధ్ర-చీపురుపల్లి: తమ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను చీపురుపల్లిలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మన్నెపురి భానోజీరావు నకు డీజీపీ డిస్క్ సిల్వర్ అవార్డు, అప్రిసియేషన్ అవార్డులను పొందారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ అవార్డుల ప్రధానో త్సవ కార్యక్రమంలో భాగంగా తన విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను చీపురుపల్లిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ మన్నెపురి బానోజీ రావు నకు డీజీపీ డిస్క్ సిల్వర్ అవార్డు, అప్రిసియేషన్ అవార్డు లు పొందినట్లు ఎస్సై కే కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. ఈరోజు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా భానోజీ రావు అవార్డును అందుకున్నట్లు ఎస్సై తెలిపారు. బానోజీ రావు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ నందు గత మూడు సంవత్సరములుగా తన సేవలను అందించారనీ... అలాగే క్రైమ్ ఇన్వెస్టిగేషన్ లలో చురుకుగా వ్యవహరిస్తూ అన్ని క్రైమ్ లలో ఇన్వెస్టిగేషన్ నందు ముందున్నారని ఎస్సై కిరణ్ కుమార్నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా బానోజీరావును ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడుతో పాటు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ చీపురుపల్లి సర్కిల్ సిబ్బంది గరివిడి గుర్ల బుధ రాయవలస ఎస్సైలు అభినందనలు తెలియజేశారు.

నూతన ఎస్సైగా సాయికృష్ణ బాధ్యతలు



విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా డి సాయి కృష్ణ గురు వారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని పోలీస్ శాఖకు ప్రతిష్ట పెంచే విధంగా పనిచేస్తానని అన్నారు విజయనగరం పోలీస్ కళాశాలలో పనిచేసిన సాయి కృష్ణ బదిలీపై గంట్యాడ రాగా గంట్యాడ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన సురేంద్ర నాయుడు స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు.

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ ఆద్వర్యంలో ...

విశాలాంధ్ర-బొబ్బిలి : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, లో జాతీయ పతాకమును రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ. సాయిశ్రీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఎ. సాయిశ్రీ మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. వివిధ జాతులు, మతాలు, కులాలు కలిసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం మనది. ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ప్రగతిపథంలో సాగుతున్న మనదేశం, ప్రపంచానికే ఆదర్శం. అందుకు అనుగుణంగానే మనం అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి ఫలాలను అందరికి అందించే బృహత్ బాధ్యతతో ముందుకు సాగుతున్నాం అని కొనియాడారు.

స్వాతంత్ర్య భారతం అభివృద్ధి విద్యతోనే సాధ్యం

మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: విద్యార్థులంతా క్రమశిక్షణతో నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదవడంతో స్వతంత్ర భారతదేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పక్కి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆయన చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా పాఠశాలలో చదివిన 2023-2024 సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రథమ,ద్వితీయ శ్రేణి విద్యార్థిని విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నగదు ప్రోత్సాహాలు అందజేశారు.

విజయనగరం టౌన్: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో జాతీయ పతాకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఏసి కేవిఎల్ఎన్ శాస్త్రి ఆవిష్కరించారు. అంతకు ముందుభారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు సిహెచ్.రాజ్యలక్ష్మి, కనక మహాలక్ష్మీ, రాధా కృష్ణ, సీనియర్ సూపరింటెండెంట్ ప్రసాదరావు పట్నాయక్, సునీల్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు జెండా వందనం, జాతీయ గీతాలు ఆలపించారు. అనంతరం కళాశాల సభామందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

వైసీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ

బొబ్బిలి: పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ లాంటి మహాత్ములు, మరెందరో మహనీయులు స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన త్యాగమూర్తులు కృషి ఫలాన్నే ఈరోజున మనమంతా కలిసి స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నాం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు చోడగంజి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

మెంటాడ/మెరకముడిదాం: మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద జిల్లా పరిషత్ మజ్జి శ్రీనివాసరావు మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డే కృష్ణవేణి సంయుక్తం గా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ అజు రఫీ జాన్ పతాకవిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్,ఎంపిపి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జైలు పాలై చివరకు ప్రాణ త్యాగాలను కూడా చేసిన మహానుభావులను త్యాగాలను కొనియాడారు. బుధరాయవలస పోలీస్ స్టేషన్ఆవరణలో ఎస్ఐ బి.లోకేశ్వరరావు. గర్భం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ, మెరక ముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లం నాయుడు, కెజిబివిలో ప్రిన్సిపాల్ కౌశ్యబేగం, బాడాం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసరావు పతాకా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మండల వైస్ ఎంపీపీ టి హరి బాబు, మండల వైసీపీ నాయకులు కే వెంకట్రావు, తాడ్డే వేణుగోపాల్ రావు ,ఎన్. వెంకటరమణ రాజు, రాము,బి. నరేష్ కుమార్, ఎంపీడీవో ఎం.రత్నం, డిప్యూటీ తహసీల్దార్ గిరిధర్, ఎంఈఓ చంద్రశేఖర్, విస్తరణ అధికారి పుష్పారావు ఇంచార్జ్ ఏపీవో నరేంద్ర కుమార్, అన్ని శాఖల సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

తెర్లాం:మండల కేంద్రం లో ఎమ్డిఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్టేషన్ తో పాటు పాఠశాల, సచివాలయం ల ఆవరణలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెర్లాం ఎమ్ డి ఓ కార్యాలయం ఆవరణలో జాతీయ పథకాన్ని ఎగురవేసిన తెర్లాం ఎమ్ పి పి నర్సుపల్లి ఉమాలక్ష్మి. ఈ సందర్భంగా ఎమ్ డి ఓ శంబంగి రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్పిపి ఉమాలక్ష్మి, ఎమ్ డి ఓ శంబంగి రామకృష్ణ, తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎస్ఐ రమేష్ నాయుడు, ఎమ్ ఈ ఓ తిర్థాధరావు వీరితో పాటు అన్ని డిపార్ట్మెంట్ కింద స్థాయి సిబ్బంది జాతీయ పతాకం ఎగరవేశారు.

రాజాం: రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు యు.పి.రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.పి.రాజు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాల ప్రతిఫలం వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. మన దేశం కోసం మనవంతు కృషి చేస్తూ ఆ మహనీయులు కన్న కలలను తీర్చిదిద్దేలా మనం ముందుకు వెళ్లాలని తెలియచేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సామంతుల రమేష్, పుర్లి అప్పలనాయుడు,హరిబాబు,చిత్తిరి నాగరాజు, వేణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలో78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పేరుమాలిలో గ్రామ సర్పంచ్ ఎస్.హేమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభావతి జాగృతి ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఎస్.వసంతరావు సౌజన్యంతో అందత్వ నివారణ కార్యక్రమంలో కృషి చేసిన ఆశా వర్కర్లు పార్వతి, ఉమా, చంద్రకళ లను సర్పంచ్ హేమలత, వైద్యాధికారి డాక్టర్ ఎస్. వెంకటేష్, డాక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా సత్కరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం రూరల్ : పట్టణంలోని కంటోన్మెంట్ రెడ్ క్రాస్ యోగా శిక్షణ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. యోగా గురువు ఆరి సుందర శివరావు ఈ వేడుకలలో పాల్గొని యోగ అభ్యాసకులకు ఆసనాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. దైనందిన జీవితంలో యోగా ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. అందరూ కలిసి జాతీయ గీతాలను ఆలపించారు. రెడ్ క్రాస్ ప్రాజెక్ట్ చైర్మన్ కె.ఆర్.డి.ప్రసాద్, కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో యోగా అభ్యాసకులు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్ట్ సిటీ పాఠశాలలో ...

విజయనగరం టౌన్ : పట్టణంలో రింగు రోడ్డు వద్ద ఉన్న ఫోర్ట్ సిటీ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రీప్రైమరీ విద్యార్థులు జాతీయ పతాకం యొక్క మూడు రంగులతో కూడిన వస్త్రాలను ధరించి దేశభక్తిని పెంపొందించే నృత్యాలను ప్రదర్శించారు. అదేవిధంగా ఇతర విద్యార్థులు కూడా భారతదేశ గొప్ప తనాన్ని తెలియజేసే నృత్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి. రాజు (శివ) మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మన దేశ నాయకులు చేసిన ప్రాణత్యాగ ఫలాలను గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

జామి: మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఎస్.అరుణ, పోలీస్ స్టేషన్లో హెచ్సి శానాపతి ఈశ్వరరావు, జామి మేజర్ పంచాయతీలో సర్పంచ్ చిప్పాడ లక్ష్మిలు జెండాను ఎగురవేసారు. ఆయ పాఠశాలల్లో పాఠశాల కమిటీ చైర్మన్లు జెండాలను ఎగురవేసారు. ఈకార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జ్యోతిభాపూలే పాఠశాలలో ...

విజయనగరంటౌన్ : మండలంలోని జమ్మునారాయణపురంలో ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ దోల గణపతి జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలను వివరించారు. దేశాన్ని కాపాడేందుకు ఎంతటి త్యాగాలు చేసారో వివరించారు. అనంతరం పలువురు దాతలు ఇచ్చిన విద్యార్థుల ఉపకరణాలను గణపతి చేతల మీదుగా అందజేసారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఇతర ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మన ఈ స్వాతంత్ర్యం

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ విద్యాలయం లో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె జాతీయ జెండాను ఎగరవేశారు మండల పరిషత్ కార్యాలయము నందు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకను జరిపారు , జడ్పీ హైస్కూల్, పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ పార్వతి, ఏపీ ఆదర్శ పాఠశాల, చందలూరు, కల్లేపల్లి, గొల్జాం, కొట్టాడా, గంగు బూడి, జడ్పీ హైస్కూలలో సర్పంచులు, ప్రధానో పాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు దాసులు పాలెం గ్రామానికి చెందిన కాటపల్లి గౌరీ నాయుడు కుమార్తె ప్రజ్ఞ లక్కవరపుకోట జడ్పీ హైస్కూల్లో మూడవ తరగతి చదువుతున్న అమ్మాయి వస్త్రధారణలో మూడు రంగుల వస్త్రధారణ ఆకట్టుకుని ఉపాధ్యాయ బృందం మండల స్థాయి అధికారుల బృందము ఆకట్టుకుంది ఈ అమ్మాయి వేసుకున్న గౌను త్రివర్ణ పతాకంలో ధరించడం విశేషమని పలువురు అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డి ఎం జి ఎస్ ప్రసాద్ రావు, ఎంపీడీవో కే రూపేష్, ఈవో అండ్ పి ఆర్ డి జి జ్ఞానేశ్వర్ రావ్, కేజీబీవీ ఎస్ ఓ ప్రవీణ్, ఎస్ ఐ ఆర్ గోపాల్ రవు ఇతర కార్యాలయాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం లో...

విజయనగరం టౌన్: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో ముందుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల నిస్వార్ధ సేవలకు ఫలితంగా మనం శ్వేచ్ఛా స్వతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియాజేశారు. కార్యక్రమం లో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్, ప్రొఫెసర్ శరత్చంద్ర బాబు, ప్రోఫ్. జె ఏం మిశ్రా, డా.అనిరుధ్ కుమార్, డా. పరికిపండ్ల శ్రీదేవి, డా. సురేష్ బాబు, డా. ప్రమా, డా. లతా, డాక్టర్ వెంకటేశ్వర్లు, డా. సూర్యనారాయణ తదితర అద్యాపకులు, ఆద్యాపకేతరులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలకు విసి కట్టిమని సర్టిఫికేట్ల ప్రధానం చేశారు.

వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో..

శృంగవరపుకోట : వాసవి క్లబ్ యూత్ మరియు వాసవి క్లబ్ మెగా ఎస్ కోట వారి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం బర్మా కాలనీ ఎంపీపీ పాఠశాల యందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ ఆత్మకూరు సాంబమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఏపీ జిఈఏ కార్యాలయంలో ..

విజయనగరం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా ఏపీ జి ఈ ఏ కార్యాలయంలో జెండాను జిల్లా అధ్యక్షులు కంది వెంకట రమణ ఆవిష్కరించారు అర్బన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు సిహెచ్ వి నతీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంది వెంకటరమణ, బి బాల భాస్కరరావు మాట్లాడుతూ మన హక్కులతోపాటు బాధ్యతల నిర్వహణలోను బాధ్యతగల ఉద్యోగులుగా ముందుందామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వై ఆర్ అనిల్ కుమార్, ఎస్ వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు లంక సత్తిబాబు, పి మేరీ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చింతల వెంకట సతీష్, బియ్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: పట్టణంలో రింగురోడ్డు వద్ద ఉన్న నారాయణ పైడితల్లి భవన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభావతి దేవి, ఆర్ ఐరవి కిషోర్ విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమర యోధులు కోసం, మన జాతీయ జెండా ప్రాముఖ్యత, మన జాతీయ గీతం గొప్పతనం కోసం వివరించారు. విద్యార్థులు సంగీత సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయ-ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : నేటి తరం విద్యార్థులు ప్రతి ఒక్కరూ దేశంపట్ల భక్తి విశ్వాసాలను దేశ అభిమానాన్ని పెంపొందించుకోవాలని" స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాఠశాల పర్యవేక్షణ అధికారి వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్బోధించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుంవేసి విద్యార్థుల కవాతును తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించడం జరిగింది. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సూర్యనారాయణ స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను చక్కగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీన్లు సూర్య చంద్ర, సత్యనారాయణ, చిన్నం నాయుడు, శేషగిరి, ఈశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ విక్రమ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విజయనగరం టౌన్ : జిల్లా కోర్టు దగ్గర ఉన్న ఆర్టీసీ వర్క్ షాప్ వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈడి జోన్-2 రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. మహనీయుల త్యాగాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఉత్తమ సేవలను అందించిన ఆర్టీసీ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎంతోమంది త్యాగ వీరుల త్యాగఫలమే నేడు ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుం టున్నామని దేశం కోసం పాటుపడి కృషిచేసిన ఎంతోమంది మహనీయులను స్మరించుకుందామన్నారు. అందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, కోమటిపల్లి దగ్గర ఉన్న న్యూటన్ స్కూల్లో ప్రిన్సిపాల్ బడే ప్రసాదు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గజపతినగరం: గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు జాతీయ జెండాను ఎగురవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయిందని ఎందరో త్యాగమూర్తుల ప్రతిఫలం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు గజపతినగరం మాజీ జడ్పిటిసి మక్కువ శ్రీధర్ సీనియర్ నాయకులు పి వి వి గోపాల్ రాజు రాంజీ రాజు లంక బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

గజపతినగరం వైసిపి కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు మండల పార్టీ అధ్యక్షులు బోడి వెంకట్రావు బెల్లాన త్రినాధ రావు కర్రి రాము నాయుడు కర్రి నానాజీ రేగ సురేష్ మండల సురేష్ కరణం ఆదినారాయణ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో జెండా ఎగరవేసిన సిఐ రమణ

గజపతినగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వి రమణ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సిఐ జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల సేవలను మరువలేని కొనియాడారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై యు మహేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆఫీస్ లో పతాకావిష్కరణ

గణపతి నగరం ఎంపీడీవో ఆఫీసు నందు గురువారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మహానుభావుల త్యాగ ఫలితం ఈ స్వాతంత్ర దినోత్సవం అని స్వాతంత్ర సమరయోధుల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు గేదెల ఈశ్వరరావు గేదెల జగదీష్ ఏవో పప్పు సుదర్శనం మరియు సర్పంచులు ఎంపీటీసీలు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
విజయనగరం
పేజీ : 3
శుక్రవారం 16, ఆగస్టు 2024

మహిళలకు స్వాతంత్రం రాలేదు : ఎంపిపి అనూష రెడ్డి

విశాలాంధ్ర-భోగాపురం : భారత దేశానికీ స్వాత్రంత్రం వచ్చి 78 ఏళ్ళు గడిచిన మహిళలకు స్వాతంత్రం రాలేదని , మహిళల స్వేచ్ఛ, సమానత్వాలు కు భంగం వాటిళ్లుతూనే ఉందని ఎంపిపి అనూష రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలలు అన్ని రంగాలలో వేధింపులకు గురౌతున్నార్నరని, మహిళల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతుందని వెల్లడించారు. ప్రస్తుతం మహిళలపై జరుగుతున్నదాడులు సిగ్గు చేటని విమర్శించారు. మండలంలోని అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వివిధ శాఖల ఉద్యోగులకు సన్మానంతో పాటు షీల్డ్, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉప్పాడ సూర్యనారాయణ , వైస్ ఎంపీపీ రావాడ బాబు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగఫలం.. స్వాతంత్ర దినోత్సవం

పేద ప్రజలు పక్షాన పనిచేయండి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే లోకం మాధవి, టిడిపి ఇంచార్జి బంగార్రాజు స్వతంత్ర దినోత్సవ వేడుకల లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే లోకం మాధవి తహసీల్దార్ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం భోగాపురం ఉన్నత పాఠశాల,పోలీస్ స్టేషన్, టోల్ గేట్ వద్ద జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచాయని అన్నారు. 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉద్యోగులందరూ బాధ్యతగా పేదల పక్షాన పనిచేయాలని కోరారు. పేదలందరికీ అభివృద్ధి,సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు ,జనసేన, టిడిపి, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేపాడలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు..

వేపాడ: మండలంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు వాడ వాడలా ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన వేపాడలో మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు దోగ్గ సత్యవంతుడు (సతీష్) చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అలాగే స్థానిక శాఖ తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తాసిల్దార్ కే.సన్యాసినాయుడు చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. వల్లంపూడి పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ కె.రాజేష్ జెండా ఎగరవేయగా పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలాపన చేశారు. అలాగే ఆదర్శ పాఠశాల, కస్తూరిబా పాఠశాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయా పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్లు, పాల్గొని త్రివర్ణ పథకాలను ఎగరవేశారు. వల్లంపూడి ఎస్సై కే. రాజేష్ విద్యార్థులకు పెన్నులు వర్క్ బుక్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టి మిఠాయిలు తినిపించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు పెద్దలు పాల్గొన్నారు.

అక్కివరం ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో వేడుకలు



డెంకాడ: మండలంలోని అక్కివరం ఆదర్శ పాఠశాలలోగురువారం అంగరంగ వైభవంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గీతాలు పిరమిడ్ వివిధ కార్యక్రమాల నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తిలకించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంది కిరణ్ పాఠశాల చైర్మన్ కంది అప్పలనాయుడు వైస్ చైర్మన్ తమ్మి నాయుడు నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ రావు మాజీ జడ్పిటిసి కంది సూర్యనారాయణ అక్కివరం సర్పంచ్ కంది కిరణ్ కుమార్ ఉప సర్పంచ్ కంది సత్యనారాయణ స్కూల్ చైర్మన్ కంది అప్పలనాయుడు వైస్ చైర్మన్ గేడి రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

మెంటాడ : విద్యా కమిటీ చైర్మన్ లుతో మండలంలో ఉన్న అన్ని పాఠశాల లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎందరో అమరవీరుల త్యాగఫలం నేడు స్వాతంత్ర దినోత్సవ జరుపుకుంటున్నామని మెంటాడ తాసిల్దార్ కొరాడ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవ వ్యాసరచన, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను, బహుమతులను మెంటాడ మండలం లోని జి.టి.పేట హైస్కూల్ విధ్యా కమిటీ చైర్మన్ రెడ్డి దేవుడు చే అందజేశారు. అనంతరం యం.పి.పి రెడ్డి సన్యాసి నాయుడు, ఎంపీడీవో త్రివిక్రమ్ రావు మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిగా తీసుకొని.. ఉన్నత వికాసం వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు డిప్యూటీ డీఈవో మోహన్ రావు ఎంఈఓ వర్మమండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు సర్పంచ్ చొక్కాకు పైడి రాజు చొక్కాకు సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో..

డెంకాడ: చింతలవలస వద్ద ఉన్న ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ పి సీతారామరాజు జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న యువత దేశ సంస్కృతిని వారసత్వ విలువలను కాపాడాలని అన్నారు ఈ ప్రయాణంలో తమకు దేశం ఏమిచ్చిందని ప్రశ్నించకుండా తాము దేశానికి ఏమి చేశాము ఏమి చేయాలో ఆలోచించాలని అన్నారు. దేశ ప్రగతిని గౌరవాన్ని ప్రతిష్టను ప్రపంచంలో ఇనుమడింపజేసేలా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్ అనిల్ ప్రకాష్ టి రమాదేవి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఏపీ మోడల్ లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

విజయనగరం టౌన్ : దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం స్థానిక అయ్యప్ప నగర్లో గల ఏపీ మోడల్ స్కూల్ లో ఘనంగా జరిగాయి. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జైరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, స్కౌట్ విద్యార్థుల చే గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. స్కూల్ ప్రిన్సిపాల్ పర్వీనా పర్వీన్, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర రావు, కమిటీ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.
..

బాడంగి : మండలంలో ప్రతి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు ప్రతి పాఠశాలలోని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ విజయ కుమారి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ జెండ ఆవిష్కరణ చేపట్టారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయులు ఆధ్వర్యంలో జెండా ఎగర వేశారు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రామకృష్ణ చేతుల మీదుగా జెండా ఎగర వేశారు. మండలంలో ఉన్న ప్రతి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కొత్తగా ఎన్నికైన పాఠశాల కమిటీ చైర్మన్‌లతో స్వాతంత్ర దినోత్సవంను జరుపుకున్నారు. స్థానిక ఎస్వీఆర్ స్కూల్ పాఠశాలలో రిటైల్ తెలుగు పండిట్ ఏ.సిచ్,వి సూర్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు ఆట పాటల్లో విజేతు లైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా పలు పాఠశాలలో సాంస్కృతిక కర్యక్రమాలను కూడా చేపట్టారు.

వంగరలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వంగర: స్వాతంత్ర్య సమర యోధులు త్యాగ ఫలమే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎంపీపీ సురేష్ ముఖర్జీ, తహసీల్దార్ డి.ధర్మ రాజు, ఎస్ఐ వీర జనార్ధన్ అన్నారు. ఆగస్టు15 భారత 78 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ను ఎంపీపీ సురేష్ ముఖర్జీ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రు డి.ధర్మరాజు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ ఐ వీర జనార్ధన్, వంగర మాస్టర్ మైండ్స్ పాఠశాలవద్ద ను సర్పంచ్ కనగల భారతి జతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను పణంగా పెట్టిపో రాడిన ఫలితమే భారత దేశానికి స్వాతంత్ర్య వచ్చిందని వారు వివరించారు. అనంతరం వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా జరిగిన ఆటలపోటీల్లో నెగ్గిన వారికి బహు మతులను అందజేశారు. గాంధీ సుభాష్ చంద్రబోష్ వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. వంగర గ్రామ సచివాలయం వద్ద ను ఆ గ్రామ సర్పంచ్ కనగల పద్మపతాకాన్ని అవిస్కరించారు. స్వచ్ఛసేవకులకు గొ టివాడరామయ్య, గొ టివాడఆనంద్ లకు దుశ్శా లువల తో సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సురేష్ముఖర్జీ, జెడ్పీటీసీ ప్రతినిది కరణం సుదర్శనరావు, తహశీల్దార్ డి.ధర్మ రాజు, సూపరింటెండెంట్ త్రినాధరావు, డిటి సుందర రావు, వంగర ఎస్ఐ వై.వి జనార్ధన్, పాఠశాల ప్రిన్సిపాల్ బి.ఈశ్వరరావు, యాజమాన్య సభ్యులు కె.పారినాయుడు, నేతాజీ ఉపాద్యాయులు రమేష్, చక్రపాణి, దాలినాయుడు, విశాలాక్షి, హరిబాబు, జ్యోతి అరుణ భారతి పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-చీపురుపల్లి : మెగాస్టార్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా చిరంజీవి అభిమాన సంఘం చీపురుపల్లి గరివిడి మరియు లైన్స్ క్లబ్ లైన్స్ క్లబ్ స్టార్స్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.. చిరంజీవి జన్మదిన వారోత్సవాలు పురస్కరించుకొని గురువారం చీపురుపల్లి లో గల శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణం వద్ద, నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంకు వెళ్లే మార్గంలో సుమారు 20 కొబ్బరి ముక్కల్ని నాటారు. ఈ కార్యక్రమంలో యువ నేత బెల్లాన వంశీకృష్ణ, లైన్స్ క్లబ్ ప్రతినిధి ఎస్ సన్యాసిరావు మాట్లాడుతూ సమాజంలో ఉన్న స్వచ్ఛంద సంస్థల సభ్యులు పారిశ్రామికవేత్తలు రాజకీయ పార్టీల కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. మొక్కలు నాటడం అందరి బాధ్యత అని వారు తెలియజేశారు. చిరంజీవి రాష్ట్ర యువత విజయనగరం జిల్లా ప్రతినిధి ఎస్విజి శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొనాలని తెలియజేశారు. అదేవిధంగా లైన్స్ క్లబ్, లైన్స్ క్లబ్ స్టార్స్ అధ్యక్షులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడూ సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ వి జి శ్రీనివాసరావు వై సన్యాసిరావు అప్పికొండ ఆది బాబు సీతారామరాజు గంట్యాడ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూసపాటి రామచంద్రరావు(రామ్ మాస్టర్) పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని డెంకాడ గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు పార్టీలకు అతీతంగా పేరు పొందిన సీనియర్ నాయకుడు పూసపాటి రామభద్రరాజు (రామ్ మాస్టర్) 70వ పుట్టినరోజు వేడుకలు ఆయన ఇంటి వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన ఇంటి వద్దకు వచ్చి కేక్ కటింగ్ చేసి పుష్పగుచ్చాలు సాలువాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ పుట్టినరోజు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాణి రాజు జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారందరికీ (రామ్ మాస్టర్) కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ బాలుర వసతి గృహ మంత్రి సందర్శన

విశాలాంధ్ర-గంట్యాడ: మండల కేంద్రంలో గల గంట్యాడ బాలురు వసతిగృహాన్ని జిల్లామంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు కలిసెట్టి అప్పలనాయుడు తో కలిసి సందర్శించారు. ముఖ్యంగా వసతి గృహంలో విద్యార్థులు పొందుతున్న సౌకర్యాలు మరియు భోజన నాణ్యతను కూడా పరిశీలించారు మంత్రి స్వయంగా వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులతో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పార్లమెంట్ సభ్యులు కలిసెట్టి అప్పలనాయుడు తో కలిసి సహభోజనం చేశారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మనదేశ చరిత్రలో ఈరోజు ప్రాముఖ్యత ఏమిటని విద్యార్థులను ప్రశ్నించారు విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం అని సమాధానం చెప్పారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్ ను కూడా పంపిణీ చేశారు మరియు విద్యార్థులు మరింత మెరుగుగా క్రమశిక్షణతో విద్యలో అభివృద్ధి చెందాలని సూచించారు. వసతి గృహ విద్యార్థుల కోరిక మేరకు ఆర్ఓఆర్ ప్లాంట్ ను మరియు సంబంధించిన కొన్ని వస్తువులను త్వరలోనే సమకూర్చుటకు ఏర్పాట్లు చేయుద మని అన్నారు.విద్యార్థులు ఏ తీరుగా చదువుతున్నది తెలుసుకొనే నిమిత్తం కొన్ని పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఇంకనూ బాగా విద్యలు అభివృద్ధి చెందాలని మరియుచెడు కార్యకలాపాలకు దూరంగా ఉండవలెనని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి సందీప్ కుమార్ ఆర్డీవో సూర్య కళ బి బి సి డబ్ల్యూ ఓ.,మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఎంపీడీవో భవాని బీసీ హెచ్డబ్ల్యూవో సీతారామ శర్మ గంట్యాడ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర-భోగాపురం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భోగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ పెద్ద మనసు చాటారు . భోగాపురం ఉన్నత పాఠశాల, కస్తూరిబా, ఆదర్శ పాఠశాలలో 10 వ తరగతి లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులుకు ధన సహాయం తో పాటు వారిని సత్కరించి బహుమతులు అందజేశారు. 1983-84 వ సంవత్సరము లో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ గత 4 సంవత్సరాలనుండి తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చదువుకున్న పాఠశాలకే పరిమితం కాకుండా వీళ్ళు అందరూ సొంత నిధులతో పేదవారికి ధన సహాయం, నేత్ర, ఆరోగ్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్నారు.

విద్యుత్ భవన్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పట్టణంలో స్థానిక దాసన్నపేట వద్ద ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంలో అధికారులు నిర్వహించారు. ముందుగ ఎం.లక్ష్మణరావు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్ జెండాను ఎగరవేశారు.ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులలో ఉత్తమ పనితిరు కనపరిచిన వారికీ అప్రిసిఏషన్ సర్టిఫికెట్స్ మరియు క్రీడాలలో గెలిచినవారికి మూమెంటములు అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. హరి, రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు , ఇతర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

రామభద్రపురం :మండల కేంద్రంలో 22 గ్రామపంచాయతీలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారము ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సులోచన రాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు లక్ష్మణరావు ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై జ్ఞాన ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరియు ఉపసర్పంచ్ చింతల రామకృష్ణ, సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తారాపురం గ్రామంలో సర్పంచ్ బి రవణమ్మ, గ్రామ సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అలాగే ఎంపీపీ స్కూల్లో స్కూల్ సురేష్ జెండాను ఆవిష్కరించారు అలాగే విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రజాప్ర.ప్రతినిధులుబహుమతులు అందజేశారు కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జాలు చేయడం దారుణం

జనసేన నేత గిరడ

విశాలాంధ్ర-రామభద్రపురం: ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూములను కబ్జాలు చేసే కోట్ల సంపాదించుకోవడం ఈమధ్య సర్వసాధారణమై పోయిందని బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అప్పలస్వామి అన్నారు. మండల కేంద్రంలో గురువారము స్టేట్ బ్యాంకు పక్కన ప్రభుత్వ స్థలం వద్ద ఆయన మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు లక్షలు విలువ చేసే భూములపై కన్నేసి స్థానిక నేతలు అండదండలతో కబ్జాలు చేయడం దారుణమని అన్నారు. ఈ కేటుగాళు ఆ భూమి ఈ భూమి అని తేడా లేకుండా పెచ్చు మీరు పోయి ఆక్రమణలు చేస్తున్న స్థానిక అధికారులు కళ్ళు మూసుకొని ఉన్నారంటే ఆ అధికారులకు చేతులు తడిపేరేమోనని అన్నారు. చెరువులు కోనేరులు రహదారులు ప్రభుత్వ స్థలాలు ఎక్కడికక్కడ ఆక్రమించుకుంటుంటే ప్రభుత్వ అధికారులు మౌనం పాటించడం సరికాదని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు ఉందని అన్నారు. ఇంత తతంగం జరుగుతున్న ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు భూ సమస్యలపై స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. గతంలో ఆ స్థలములో హెచ్చరిక బోర్డులు పెట్టిన బోర్డులు పీకేసి జెసిబి తో చదునుచేసి దర్జాగా ఆ స్థలాన్ని అమ్మకానికి పెట్టడం చాలా ఘోరాతి ఘోరమని అన్నారు. తక్షణమే ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులు ఆ స్థలము కబ్జాదారులు చెరలోకి వెళ్లకుండా అడ్డుకోవాలని ఆయన కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు జరిపి ఆ స్థలంలో ధర్నాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రశంసలు

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం పోలీస్ స్టేషన్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేయుచున్న తిరుమల సూర్యనారాయణ రాజు ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా భోగాపురం పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ రవికుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే భోగాపురం విద్యుత్ ఎ.ఈ గా పనిచేస్తున్న షేక్ మస్తాన్ వలి ఉత్తమ ఎ.ఈ గా ఎంపికయ్యారు. విజయనగరం 14 గ్రామీణ మండలాలలో ఉత్తమ ఎ.ఈ షేక్ మస్తాన్ వలి ఆపరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ల నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ . ఈ సందర్భంగా భోగాపురం విద్యుత్ కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు

తెంటు జయ ప్రకాష్ సేవలను మరువలేం

విశాలాంధ్ర-బాడంగి: సుదీర్ఘ కాలము ప్రజా సేవ చేసిన కీర్తిశేషలు తెంటు జయప్రకాష్ సేవలను మరవలేమని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు. జయప్రకాష్ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి గురువారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెర్లాం నియోజకవర్గంలో ఆయన ఎనలేని సేవలను అందించారు. తెలుగుదేశం పార్టీకి ఆయన లేని లోటు కొట్టించినట్లు కనిపిస్తుందని అన్నారు . బాడంగి. తెర్లాం మండలాల్లో ఆయన చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కనిపిస్తూనే ఉన్నాయన్నారు .ఈ మండలాల్లో ఆయన వేసిన పునాదుల వలనే ఇప్పటికి తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందని చెప్పడంలో అతిశయోక్తి కాదన్నారు. తెం.టు కుటుంబము మా కుటుంబముతో ఎన్నో ఏళ్లగా పటిష్టమైన బంధం ఉందన్నారు. ఆ బంధాన్ని మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు తో కూడా కొనసాగిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మీ నాయుడు మాట్లాడుతూ స్వర్గీయ తెంటుప్రకాష్ ఈ ప్రాంతానికి అనేక అభివృద్ధి పనులు చేపట్టారు అన్నారు. తెలుగుదేశం పార్టీతో ఆయనకు ఎనలేని బంధం ఉండేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు వైస్ ఎంపీపీ సింగరెడ్డి భాస్కరరావు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు తెంటూ రవిబాబు కార్యదర్శి ఎల్ ఈశ్వరరావు మార్నింగ్ సర్పంచ్ కండి రమేష్ బాడంగి ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు , గజరయనవలస ఎంపిటిసి పాలవలస గౌరీ , గుణుపూర్ శ్రీనివాసరావు తో పాటు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు వీరంతా జయప్రకాష్ జయంతనే పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి కట్టారు.

స్వాతంత్ర్యం ప్రజల స్వేచ్ఛహరణ : ఎమ్మెల్యే లోకం నాగమాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్లు పూర్తయినా ప్రజల స్వచ్ఛని కొంతమంది హరిస్తున్నారని ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడుతుందని చెప్పారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, పతివాడ గోవిందరావు, జనసేన నాయకులు రవ్వానాని, అంబళ్ల అప్పలనాయుడు, ఎంఎం నాయుడు, భాను, ఎంపీడీఓ గిరిబాల, ఎంఇఓ యుఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ, రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రద్దు చేయాలి

నల్ల బ్యాడ్జీలతో ఏపీ రైతు కూలీ దళిత సంఘం ర్యాలీ నిరసన..

విశాలాంధ్ర-వేపాడ : ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే రద్దు చేయాలని ఏపీ రైతు కూలీ దళిత సంఘం జనరల్ సెక్రెటరీ ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు జెండాలతో మండల దళిత సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.గురువారం మండల కేంద్రమైన వేపాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అక్కడినుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలు చేతబట్టి బ్యానర్లతో జంట గ్రామాలైన వేపాడ, వల్లంపూడి గ్రామాల పురవీధులలో ర్యాలీ నిర్వహిస్తూ ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కఠినంగా అమలు చేయాలని,బాధితులకు రక్షణ కల్పించి ఉపాధి కల్పించాలని, అలాగే విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే అక్కడ పోలీస్ అధికారులను కమీషనర్లను బదిలీ చేసి ముద్దాయిలను అరెస్టు చేయాలని నినాదాలతో హోరెత్తించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని తాసిల్దార్ కే. సన్యాసినాయుడుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ వినతిపత్రాన్ని పై అధికారులకు అందజేస్తానని తహసిల్దార్ తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ దళితుకూలి రైతు సంఘం జనరల్ సెక్రటరీ గాలి ఈశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా దేశంలో దళితులపై నేటికీ అణచివేత దాడులు జరుగుతున్నాయని ఇప్పటి పరిపాలన కన్నా నాటి బ్రిటీష్ పరిపాలన బాగుండేదని వాక్యానించారు.జీవో నెంబర్ 314 తెచ్చి దేశంలో దళితులను అనగదొక్కాలని కుట్ర పండుతున్నారని దీనిపై దేశంలో దళితులందరూఏకమవలసిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వెంటనే రద్దు చేయాలని లేకుంటే రాష్ట్రంతో పాటు దేశంలో కూడా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.అలాగే దళిత సంఘాలు చేపట్టిన ఈ ర్యాలీలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లంపూడి ఎస్సై కే.రాజేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు అధ్యక్షుడు దెబార్కి కిరణ్, దళిత నాయకులు గుమ్మాల రమణ,కెర్రీ దేముడు,ఆతవ నాగరాజు, మరడాన దేముడు, దళిత మహిళలు,యువకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.